# సూర్య

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

ఆదివారం,21 జనవరి 2024




## విద్యార్థుల చేతుల్లో దేశ భవిష్యత్

**ఉమ్మడి జెడ్పీ చైర్ పర్సన్ పద్మశ్రీ ప్రసాద్, జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్**





**ఏలూరు, మేజర్‌న్యూస్:** దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఇమిడి ఉంది అని జిల్లా ప్రజా పరిషత్ ఛైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయంలోని సమావేశపు హాలులో శనివారం జరిగిన 'విజయ కేతనం' పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ఛైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ విద్యార్థులకు 10వ తరగతి పరిక్షల నేపధ్యంలో పరీక్షా ప్రశ్నావళికి అనుగుణంగా జవాబులు వ్రాసేందుకు వీలుగా అర్ధవంతంగా తయారు చేయబడిన విజయ కేతనం పుస్తకం నిష్ణాతులైన ఉపాధ్యాయులచే రూపకల్పన చేయబడినదని, . ఈ పుస్తకాన్ని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకొని పరిక్షలు దగ్గర పడుచున్నందున కష్టపడి చదివి మంచి మార్కులు సాదించి తల్లి దండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని పద్మశ్రీ అన్నారు.

జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ఈ పుస్తకాన్ని సరిగ్గా వినియోగించుకోవాలని, ఈ సంవత్సరం మన జిల్లా లో 85 శాతం ఉత్తీర్ణత నమోదుకావాలని, తదనుగుణంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వైయస్సార్సీపి బిసి సెల్ అధ్యక్షులు ఘంట ప్రసాద రావు గారు మాట్లాడుతూ ఈ పుస్తకం ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థులకు ఉపయోగపడుతుందని, ఈ పుస్తక రూపకల్పనకు కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వాహణ అధికారి, జిల్లా విద్యాశాఖాధికారి, జిల్లా పరిషత్ ఉప ముఖ్యకార్యనిర్వాహణ అధికారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన

**భద్రతా మాసోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్, ఎస్‌పి, ఆర్‌టిఓ**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** రహదారి ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు విస్తృత అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ రవాణా శాఖాధికారులకు సూచించారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం జాతీయ భద్రతా మాసోత్సవాల పోస్టర్‌నుజిల్లాకలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ రహదారి భద్రతపై సరైన అవగాహనా లేని కారణంగా అధికశాతం ప్రమాదాలు జరుగుతున్నాయని, ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రతపైప్రజలకుఅవగాహనకలిగించేందుకు విస్తృతమైన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

ఏలూరు జిల్లానురోడ్డు ప్రమాదరహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు కృషి చేయాలన్నారు.జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డి.మేరీ ప్రశాంతి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ఆటో డ్రైవర్లు, ప్రజలు, యువతకు రహదారి భద్రత పైముఖ్యంగా హెల్మెట్ ధారణపై యువతకు పోలీసుఅధికారులతో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపరవాణా కమీషనర్ ఎస్.శాంత కుమారి, ఏలూరు డిఎస్పీ ఈ. శ్రీనివాసు, ఆర్‌టిఓ కె శ్రీహరి, ఎంవిఐలు జి.ప్రసాదరావు, అసిస్టెంట్ ఎంవిఐలు బి.అజ్మీర్, జి.స్వామి, పి.నరేంద్రబాబు, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి కె.బి.సీతారాం, ప్రభృతులు పాల్గొన్నారు.

# ఏం చేద్దాం?

**టిడిపిలో చేరితే వచ్చే లాభమెంత?నష్టమెంత?**
**ఎమ్మెల్యే ఎలీజా వర్గం తర్జన భర్జన!**

**ఏలూరు, సూర్యబ్యూరో :** నాడు ఐఆర్ఎస్ అధికారిగా గౌరవప్రదమైన స్థానంలో బాధ్యతలు నిర్వహిస్తూ అనూహ్యంగా రాజకీయాలలోకి వచ్చి, వైసీపీ సీటు సాధించి, ఏలూరు జిల్లాలోని చింతలపూడి ఎస్‌సి రిజర్వుడు స్థానం నుండి పోటీ చేసి, అత్యధిక మెజార్టీతో గెలిచిన విఆర్ ఎలిజా రాజకీయ భవిష్యత్తు ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. మళ్లీ చింతలపూడి నుండి పోటీ చేయడానికి అధికార వైసిపి అధినాయకత్వం సర్వే పేరుతో నిరాకరించడంతోఏం చేయాలా? అనే మీమాంసలో ఉన్నారు.అయితే ఉమ్మడి కృష్ణా జిల్లాలోని మాజీమంత్రి, పెనమలూరు ఎమ్మెల్యే పార్థసారథి కూడా తీవ్ర అసంతృప్తితో వైసీపీ నుండి బయటకు వచ్చి, తెలుగుదేశంలో చేరడానికి రంగం సిద్ధం చేసుకున్నారు. ఆయన ఈనెల 23 లేదా 24వ తేదీన తెలుగుదేశంపార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశంలో చేరటం దాదాపుగా ఖాయం అయింది. ఆయనకు పెనమలూరు సీటు ఇవ్వాలా?నూజివీడు సీటుఇవ్వాలా అనే ?సందిగ్ధత కూడా తొలగి,ఆయన సొంత పెనమలూరు స్థానం నుండి పోటీ చేయడం అనివార్యంగా కనిపిస్తోంది. ఆఖరి నిమిషంలో మార్పులు జరిగితే మినహా పార్థసారథి రాజకీయ భవిష్యత్తు పై ఒక నిర్ణయానికి వచ్చారు. ఇక ఆయన బాటలోనే ఎమ్మెల్యే ఎలిజా, కృష్ణా జిల్లాకు చెందిన మరో ఎస్‌సి ఎమ్మెల్యే, గుంటూరు జిల్లాకు చెందిన బీసీ నేత,ఎమ్మెల్సీ కూడా పార్థసారథితో కలిసి తెలుగుదేశంలో చేరడంఖాయం అనే వార్తలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో



ఎమ్మెల్యే ఎలీజా ఇటీవల విజయవాడలో ఎమ్మెల్యే పార్థసారథిని కలిశారు. ఆయన ద్వారా సంప్రదింపులు జరిపారు. చివరకు ఎమ్మెల్యే ఎలీజా వైసీపీని వీడి టిడిపిలోకి వెళ్లడానికే దాదాపుగా నిర్ణయించుకున్నట్టు సమాచారం. అయితే చింతలపూడి నియోజకవర్గం నుండి పోటీకి తెలుగుదేశం జనసేనకూటమి తరపున ఆయనకు సీటు ఇస్తారా?పార్టీ అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్సీ ఇస్తారా? ఎటువంటి హామీ లభించింది? ఏం జరగబోతోంది? ప్రశ్నలకు సమాధానం లేదు. ఇప్పటికీ ఆయన పరిస్థితిపై స్పష్టత లేదు.అయితే ఈ పరిణామాలను చింతలపూడి నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు కూడా నిశితంగా పరిశీలిస్తున్నారని సమాచారం.కానీ ఐదేళ్ల రాజకీయ జీవితం తరువాతఎస్‌సి ఎమ్మెల్యేకు పార్టీమారేపరిస్థితిరావడం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో చర్చనీయాంసంగా మారింది. ఏది ఏమైనా మరో రెండు రోజుల్లోఎమ్మెల్యే ఎలీజా రాజకీయ భవిష్యత్తుపై స్పష్టత రానున్నట్టు సమాచారం.





## డిప్యూటీ సీఎం 'కొట్టు' ఆధ్వర్యంలో రాహుకేతు పూజలు

**భారీగా తరలివచ్చిన భక్తులు**

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:**దేవాదాయ ధర్మదాయశాఖ నిర్వహణలో ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ సారధ్యంలో పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో శనివారం శ్రీకాళహస్తీశ్వరుని రాహు కేతు పూజలు జరిగాయి. రాష్ట్రంలోని 10 ప్రధాన ఆలయాలకు చెందిన విశేషమైన పూజలు, కళ్యాణాలు సుమారు 50 రోజులపాటు జరిగేలా ధర్మ ప్రచార మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. దీనికోసం తాడేపల్లిగూడెం పుర ప్రజలు ఇలవేల్పు, గ్రామ దేవత శ్రీ బలుసులమ్మ అమ్మవారి ఆలయం వద్ద విశాలమైన ప్రాంగణంలో భారీ ఎత్తున ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా శనివారం శ్రీకాళహస్తీశ్వరుని రాహు కేతు పూజలు జరిగాయి. ఈ పూజలకు తాడేపల్లిగూడెం పరిసరప్రాంతాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి సుమారు 1500 మంది జంటలు అంటే 3,000 మంది అత్యంత భక్తి శ్రద్ధలతో, నిష్టగరిష్టులై పూజలలో కూర్చున్నారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయం నుంచి ధర్మ ప్రచార రథం, వేద పండితులు, అర్చక స్వాములు తరలివచ్చారు వీరంతా శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏ రీతిన రాహు కేతు పూజలు నిర్వహిస్తారో అదే రీతిన తాడేపల్లిగూడెం ధర్మ ప్రచార మహోత్సవంలో భాగంగా రాహుకేతు పూజలు నిర్వహించారు ఈ పూజలకు అవసరమైన పూజా ద్రవ్యాలను శ్రీకాళహస్తి దేవస్థానం నుంచి తీసుకువచ్చి పూజలో పాల్గొన్న కూర్చున్న వారందరికీ ఉచితంగా అంతే చేశారు అలాగే శ్రీకాళహస్తీశ్వరుడికి ఎంతో ప్రీతిపాత్రమైన జిలేబి వడ ప్రసాదాన్ని పూజలో పాల్గొన్న వారికి అందరికీ అందజేశారు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ సాధనీ కుమారి దంపతులు యువ నాయకులు కొట్టు విశాల్ కీర్తిదంపతులు పూజలో పాల్గొన్నారు ప్రఖ్యాత వేద పండితులు అర్చక అకాడమీ డైరెక్టర్ వేదాంతం రాజగోపాల చక్రవర్తి పర్యవేక్షణలో ఈ పూజలు నిర్వహించారు పలువురు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు రాహు కేతు పూజలో పాల్గొన్నారు

ఈ సందర్భంగా మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ ఈ ప్రాంతమంతా సుభిక్షంగా ఉండాలని ప్రజలు ఎంతో సంతోషంగా శాంతియుతంగా జీవనం సాగించాలని ఈ ధార్మిక మహోత్సవాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జంటలతో పాటు యువతీ యువకులు అత్యధిక సంఖ్యలో పాల్గొనడం విశేషం.

## ద్వారకాతిరుమల నుండి కొవ్వూరు మంత్రి క్యాంపు కార్యాలయనికి ర్యాలీ



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:**గోపాలపురం నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా నియమితులైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంశాఖ మంత్రివర్యులు తానేటి వనితకి అభినందనలు తెలిపేందుకు శనివారం ఉదయం మండలంలోని పలు గ్రామాల నుండి మండల ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, మండల యువ నాయకుడు బొండాడ వెంకన్న బాబు ఆధ్వర్యంలో భారీ కారు ర్యాలీతో బయలుదేరి ఆమెక్యాంప్‌కార్యాలయంలోకలిసి అభినందనలు తెలిపారు.

## ఆక్వా రైతుల టూ కే రన్





**పాలకొల్లు, మేజర్ న్యూస్:** పాలకొల్లు పట్టణంలో జై భారత్ శ్రీ క్షీరారామ ఆక్వా రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం వేలాది మంది ఆక్వా రైతులతో 2కే ర్యాలీని ఘనంగా నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు సారథ్యంలో ఈ కార్యక్రమం రెట్టించిన ఉత్సాహంతో జరిగింది. ఈ ఆక్వా రైతుల 2కే ర్యాలీలో.. పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు పాల్గొని సంఘీభావం తెలియజేశారు. ఆక్వా రైతుల సమస్యలను పరిష్కరించేందుకు పూనుకున్న జై భారత్ శ్రీ క్షీరారామ ఆక్వా రైతు సంఘం కృషి ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.ఎమ్మెల్యే నిమ్మల మాట్లాడుతూ ఆక్వా రైతుల ద్రోహి సీఎం జగన్ అంటూ విమర్శించారు. జగన్, జె టాక్స్ ధన దాహానికి ఆక్వా రైతాంగం బలైపోతుందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ ఎత్తివేసి పాతాళానికి నెట్టేసిన జగన్ ఆక్వా రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. సీఎం జగన్ ను ఆక్వా రైతులు క్షమించరని,టిడిపి జనసేన కూటమి అధికారంలోకి వచ్చాక నిబంధనలు లేకుండా యూనిట్ రూ. 1.50 పైసలు కే.ఆక్వా రైతులకు విద్యుత్తును అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పెద్ద సంఖ్యలో ఆక్వా రైతులు పాల్గొన్నారు, ఆక్వా సంఘ అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు మాట్లాడుతూ ఆక్వా రైతులు సంక్షోభంలో ఉన్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కళ్లు తెరవాలని, రైతులను ఆదుకోవాలని అన్నారు, మార్చి 31 లోపు ఆ కార్ రేకులు న్యాయం చేయకపోతే క్రాఫ్ట్ హాలిడే ప్రకటిస్తామని, అవసంమైతే చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టనున్నట్లు చెప్పారు, సీడ్ ప్లాంట్లకు గుర్తించి లైసెన్స్ ఇవ్వాలని లేకుంటే రైతులు నష్టపోతున్నారని అన్నారు, గతంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు రైతులకు సబ్సిడీపై ఇచ్చేవారని నేడు ఆ పరిస్థితులు కానరావడం లేదని అన్నారు ప్రభుత్వం వెంటనే ప్రాసెసింగ్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని అలాగే రొయ్య రేట్లు పెరిగేట్టు చర్యలు చేపట్టాలని, ప్రభుత్వాలకు రొయ్య ఎగుమతులు వల్ల కోట్ల రూపాయలు ఆదాయం వస్తున్న సంగతి గుర్తుతెరగాలన్నారు, రైతులు ర్యాలీగా వెళ్లి పాలకొల్లు తాసిల్దార్ కు వినతిపత్రం అందించారు, అలాగే విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం అందించారు, ఈ కార్యక్రమంలో రుద్రరాజు సత్యనారాయణ రాజు, సజ్జ బుజ్జి, బోనం చినబాబు, మేడిది జాన్ డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు,

# నేవీ ఆయుధ కర్మాగారం మాకొద్దు





**ఆదివాసి గిరిజనులు ఆందోళన**

**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** భూములు ఇచ్చేది లేదు ఆయుధ కర్మాగారం మాకొద్దు అంటూ గిరిజనులు అధికారుల మందు ఆందోళన చేశారు. జీలుగుమిల్లి మండలం వంక వారి గూడెం గ్రామపంచాయతీ పరిధిలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే నేవీ ఆయుధాలు (మందు గుండు) సామాగ్రి నిల్వ చేసే కంపెనీ స్థాపించేందుకు చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ సభలో గిరిజనులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. గతంలో గ్రామపంచాయతీ వద్ద మొదటిసారి గత ఏడాది డిసెంబర్ 12వ తేదీన గ్రామసభ నిర్వహించారు. ఈ ఏడాది రెండోసారి శనివారం గ్రామ సభ గ్రామ సర్పంచ్ కుంజ పార్వతి అధ్యక్షతన నిర్వహించారు. గ్రామసభకు జీలుగుమిల్లి తాసిల్దార్ సుందర్ సింగ్, జంగారెడ్డిగూడెం తాసిల్దార్ జోజి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి ఎస్ కె కాజా బాబు, వీఆర్వో రాజు ప్రజాభిప్రాయ సేకరణ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో 1166.55 ఎకరాల భూమిని నేవీ ఆయుధ కర్మాగారానికి సేకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చే అంశాలను ఉన్నత అధికారులకు తెలియజేయునన్నట్లు వెల్లడించారు. గిరిజనులు తమ అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు. అయితే వంక వారి గూడెం పంచాయతీలోని గిరిజనులు గ్రామస్తులు ఆదివాసి సేన రాష్ట్ర అధ్యక్షుడు మడక వెంకటేశ్వరరావు, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు తెల్లం రామకృష్ణ ప్రజాసంఘాల నాయకులు తమ పంచాయతీలో నేవీ ఆయుధ మందు గుండు సామాగ్రి కర్మాగారాన్ని నిర్మించవద్దని వ్యతిరేకించారు.

గ్రామపంచాయతీ ద్వారా ఆయుధ కర్మగారాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలియజేశామని అన్నారు. ఈ నావి కర్మా గారం వలన తమ జీవనోపాధి దెబ్బ తినడమే కాకుండా ఈ ప్రాంతం కలుషితం అవుతుందని పేర్కొన్నారు.తమ భూములు నేవీకర్మాగారానికి ఇచ్చేది లేదంటూ నినాదాలతో ఆందోళన చేస్తూ అధికారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు తెల్లం దుర్గారావు, ఆదివాసి జేఏసీ ఉపాధ్యక్షులు మొడియం శ్రీనివాసరావు ,నాయకులు మడకం శేషారావు, కుంజా సోమరాజు ,సరిపల్లి అప్పారావు, గూడెల్లి వెంకటరావు గిరిజనులు పాల్గొన్నారు.

# ఘనంగా పట్టిసం మహాశివరాత్రి ఉత్సవాలు





**భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా ఏర్పాట్లు**
**మహాశివరాత్రి ఉత్సవాల అధికారుల సమావేశంలో**
**పిఓ,ఐటీడీఏ ఎం.సూర్యతేజ**

**పోలవరం,మేజర్‌న్యూస్:** భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని ఐటిడిఏ పివో ఎం. సూర్యతేజ అధికారులను ఆదేశించారు. శనివారం పట్టిసం గ్రామ సచివాలయం వద్ద మార్చి 7 నుంచి 9వ తేదీ వరకు మహాశివరాత్రి సందర్భంగా శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరేశ్వరస్వామి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంధసంస్థలతో మహాశివరాత్రి పట్టిసం ఉత్సవకమిటీ చైర్మన్, ఆర్డిఓ అద్దయ్య అధ్యక్షతన మొదటి సమావేశం నిర్వహించారు. ఐటిడిఏ పివో ఎం. సూర్యతేజ సమక్షంలో ఆర్డిఓ అద్దయ్య సమీక్షా సమావేశంజరిపారు. ఈ సందర్భంగా ఐటిడిఏపివోయం.సూర్యతేజమాట్లాడుతూమహాశివరాత్రి ఉత్సవాలకు భక్తులమనోభావాలకు తగిన రీతిలో ఏర్పాట్లను చేపట్టాలన్నారు. ఆలయం వద్ద ప్రధాన రహదారుల్లో రాకపోకలకు అంతరాయం కలుగకుండా, తొక్కిసలాట జరుగకుండా ట్రాఫిక్ నియంత్రణ , బారికేడ్ల ఏర్పాటు చేపట్టాలన్నారు. ఉత్సావలు సందర్బంగా ఆలయ పరిసరాల్లో పారిశుధ్య పనులు ప్రాధాన్యతతో నిర్వహించాలని, భక్తుల రద్దీకి తగ్గట్టుగా భద్రత ఏర్పాట్లు చేపట్టాలన్నారు. అలాగే త్రాగునీరు, ప్రధమ చికిత్సా శిబిరాలు,గోదావరి వద్ద గజఈతగాళ్లు, మరుగుదొడ్లు, అందుబాటులో ఉంచాలన్నారు.భక్తుల కొరకు తాత్కాలిక మరుగుదొడ్లు, రాత్రి పూట విద్యుత్ దీపాలు,భక్తులకువివిధ సమాచారం అందించేం దుకు పబ్లిక్ అడ్రస్ సిస్టం,సిసి కెమేరాల ఏర్పాటు చేయాలన్నారు. ఆర్టీసి బస్సులు, పార్కింగ్ స్థలాలు, రోడ్లు మరమ్మత్తులు, అగ్నిమాపక వాహనాలు, 108,104వాహనాలను సిద్ధంచేయుట,తదితర సౌకర్యాల ను వారివారి శాఖల పరిధిలో గల జిల్లా అధికారుల పర్యవేక్షణలో ఏర్పాట్లు సిద్దం చేయాలని తెలిపారు. ఈ ఏర్పాట్ల విధులలో అలసత్వం వహించిన అధికారులపై శాఖాపరమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పివో ఐటిడిఏ సూర్య తేజ తెలిపారు. ఈ మహాశివరాత్రి ఉత్సవాలను అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంధ సంస్థలు, గ్రామ ప్రజలు మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయడానికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఉత్సవకమిటీ చైర్మన్, ఆర్డిఓ అద్దయ్య మాట్లాడుతూ మార్చి 7 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించే ఈ మహాశివరాత్రి ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను సంబంధిత అధికారులు వారి శాఖల వివరాలను రెండవ సమావేశంలో తెలియపరచాలని తెలిపారు. సమావేశంలో యంపిపి సుంకర వెంకటరెడ్డి, సర్పంచ్ జయరామ్ మూర్తి, తహశీల్దారు బి. సుమతి, ఆలయం ఇఓ సంగమేశ్వరశర్మ, యంపిడిఓ జి. శ్రీను, సర్కిల్ ఇన్ఫెక్టర్ జి. మధుబాబు, ఎస్సై పవన్ కుమార్, ఎండోమెంట్ అధికారులు, ఇరిగేషన్,విద్యుత్,ఆర్టిసి,తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి - ప్రజలకు వారధిగా పనిచేయాలి

**- జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్**



**ఏలూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకుతీసుకువెళ్లేందుకు సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అన్నారు. జిల్లా సమాచార పౌర సంబంధాధికారిగా పదోన్నతిపై నియమింపబడిన కె.వి.రమణారావు శనివారం జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ రమణారావు కు అభినందనలు తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, వాటిని అర్హులైన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా ప్రభుత్వ పథకాలకు విస్తృత ప్రచారం కల్పించి ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా సమాచారశాఖ అధికారులు పనిచేయాలన్నారు.జిల్లా పౌర సంబంధాధికారి ఆర్.వి.ఎస్. రామచంద్రరావు, డివిజినల్ పి.ఆర్.ఓ సిహెచ్. దుర్గా ప్రసాద్, ప్రభృతులు పాల్గొన్నారు.

## హైకోర్టు జడ్జితో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ భేటీ



**ఏలూరు,మేజర్‌న్యూస్:**ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో ఆదివారం 11వ అదనపు జిల్లా కోర్టు ప్రారంభ కార్యక్రమంలో భాగంగా శనివారం రాత్రి ఏలూరు రెవిన్యూ గెస్ట్ హౌస్ కు విచ్చేసిన రాష్ట్ర హైకోర్టు జడ్జి బి. కృష్ణమోహన్ ను జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్,న్యాయమూర్తులు మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి న్యాయమూర్తి గౌరవ బి. కృష్ణమోహన్‌తో కొద్దిసేపు సమావేశం అయ్యారు.

## పోలింగు స్టేషన్లలో సదుపాయాలు నెలాఖరులోపుగా పూర్తి

**- అధికారులకు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశం**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** భీమవరం మండలం తుందుర్రు సచివాల యం, పట్టణంలో చింతలపాటి బాపిరాజు ఉన్నత పాఠశాల పోలింగు స్టేషన్లను సంబంధిత అధికార్లుతో శనివారం జిల్లా కలెక్టరు పరిశీలిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పోలింగు స్టేషన్లు వెళ్లడానికి రావడానికి వేరు, వేరు ద్వారాలు గాని, ఒకటే పెద్ద ద్వారం ఉంటే పార్టిషన్ తప్పనిసరిగా ఉండాలన్నారు.అలాగే మహిళలకు, పురుషులకు వేరు వేరు టాయిలెట్స్ ఉండాలని, ఒకే టాయిలెట్ ఉంటే పురుషులకు తాత్కాలిక టాయిలెట్ ను ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. దివ్యాంగులకు వీలుగా ర్యాంపును సిద్ధం చేయాలన్నారు. లైటింగు ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, అవసరమైన చోట హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయాలని ఆమె తెలిపారు. సరిపడేంత ఫర్నిచరు కూడా ఉండాలని తెలిపారు.పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగు స్టేష న్ల నందు వసతులు ఏర్పాటును జిల్లా విద్యాశాఖ అధికారి చూడాలని, పట్టణ ప్రాంతాల్లోనే కమ్యూనిటీ హాల్స్, అంగన్వాడి సెంటర్లను, వ్యవసాయ, అసోసియేష హాల్స్ ను మున్సిపల్ కమిషనర్లు సిద్ధం చేయాలన్నారు.పోలింగు స్టేషన్లు మార్పుల అవసరాన్ని పరిశీలించి, జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో భీమవరం ఆర్డీవో కే శ్రీనివాసులు రాజు, తహశీల్దారు వై రవికుమార్, మున్సిపల్ కమిషనరు యం.శ్యామల, బిఎల్వోలు, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
పశ్చిమ గోదావరి
ఆదివారం
21 జనవరి 2024


## నా ఓటు - నా బాధ్యత - ప్రచార సెల్ఫీబోర్డు ఆవిష్కరణ




సెల్ఫీదిగిన జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

**ఏలూరు, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అన్నారు. రానున్న ఎన్నికల నేపధ్యంలో శనివారం ఏలూరు కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన నా ఓటు– నా బాధ్యత అనే సెల్ఫీ బోర్డును కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ కూడా సెల్ఫీ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను ఓటుహక్కు కలిగియున్నాను నేను ఓటు వేస్తాను అనే నినాదంతో ఓటర్లంతా రానున్న ఎన్నికల్లో తమ ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. ఓటు సామాన్యుల వజ్రాయుధమని రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్య మనుగడను కాపాడుకోవాలంటే ఓటుహక్కు ఒక్కటే మార్గమన్నారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమీషనరు ఎస్. వెంకటకృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ఆడుదాం ఆంధ్ర కిట్లు పంపిణీ



**నర్సాపురం, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టినఆడుదాం ఆంధ్రా మండలస్థాయి క్రీడా పోటీలను నరసాపురం అర్బన్ నందు విజయవంతంగా పూర్తి చేసారు. క్రీడాకారులను నియోజకవర్గ స్థాయికి ప్రమోట్ చేసి ఆడుదాం ఆంధ్రా కిట్స్ ను మున్సిపల్ ఛైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకట రమణ,వైస్ చైర్ పర్సన్ కామన నాగిని ,కమీషనర్ డా,, కోడూరు వెంకటేశ్వరరావులు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలోసి ఐ గోటేటి అరుణకుమారి ఆర్ ఐ నానాజీ,వ్యాయమ ఉపాధ్యాయులు ,సచివాలయ సిబ్బంది క్రీడాకారులు, క్రీడాఅభిమానులు పాల్గొన్నారు.

# ప్రయాణం సురక్షితం, సుఖప్రదం కావాలి

– రహదారి భద్రతా మాసోత్సవాలను ప్రారంభించిన జిల్లా ఎస్.పి



**భీమవరం,మేజర్ న్యూస్ :** ప్రయాణం సురక్షితం, సుఖప్రదం కావాలని జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ యు.రవి ప్రకాష్ అన్నారు. 35వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను జిల్లా ఎస్పీ శనివారం ఎస్పీ కార్యాలయంలో భద్రతా మాసోత్సవాల కరపత్రాలు, గోడ ప్రతులు, బ్యానర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యు.రవి ప్రకాష్ మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ నుండి ఫిబ్రవరి 19 వ తేదీ వరకు రహదారి భద్రతా మాసోత్సవాలు జరుగుతాయన్నారు. రహదారి భద్రతపై ప్రతి ఒక్కరూ విధిగా అవగాహన కలిగి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. రహదారి భద్రత నియమాలు పాటించాలని, కుటుంబాన్ని, ఆత్మీయులను గుర్తు పెట్టుకోవాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. జిల్లా రవాణా అధికారి టి.ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా నిర్దేశిత తేదీలలో వివిధ కార్యక్రమాలను చేపడుతున్నట్లు చెప్పారు. పశ్చిమ గోదావరి జిల్లా అంతటా, పోలీస్, ఆర్ బి, పంచాయతీ రాజ్, మునిసిపల్, మెడికల్ హెల్త్, నేషనల్ హైవేస్, శాఖలసమన్వయంతో రహదారి భద్రత మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమములో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు సిహెచ్ వెంకట రమణ, కె.ఎస్.ఎన్. ప్రసాద్, అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు ఏం.రవి కుమార్,ఎన్.ఎల్.ఎస్ లక్ష్మి, అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# లైంగిక వేధింపుల నిరోధక చట్టాలపై అవగాహన

– మూడవ అదనపు న్యాయమూర్తి, చైర్ పర్సన్ పి.శ్రీ సత్యా దేవి

**భీమవరం,మేజర్ న్యూస్ :** స్థానిక కోర్టు సమావేశ మందిరంలో మహిళలపై లైంగిక వేధింపులు నిరోధక చట్టం పై అవగాహన ప్రత్యేక సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మూడవ అదనపు గౌరవ న్యాయమూర్తి, చైర్ పర్సన్ పి.శ్రీ సత్యా దేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ మహిళలు, బాలికలను రక్షించడానికి ఎన్ని చట్టాలు ఉన్న మనలో ఐక్యత లేకపోయినా, బాధితులకు సంఘీభావం తెలపకపోయినా మనకు ఉన్న హక్కుల గురించి అవగాహన లేకపోయినా వాటిని సమర్ధవంతంగా వినియోగించు కోలేమని న్యాయ మూర్తి అన్నారు. మన కళ్ళముందే ఒక మహిళకు అన్యాయం జరిగినప్పుడు దానిని అందరూ సామూహికంగా ఖండించడంతో పాటు బాధితురాలు పూర్తిస్థాయిలో సంఘీభావం తెలిపి ఆమె తరపున ధైర్యంగా పోరాడి, పిర్యాదుకు సహకరించాలన్నారు. ప్రతి ఒక్కరిలో తమ హక్కులపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉన్నపుడే మనకు ఆత్మస్థైర్యం, సమస్యను ఎదుర్కొగలమని ధీమా ఉంటుంద న్నారు. జిల్లాలో మహిళలు, బాలికల హక్కులు పై ఐసిడిఎస్ శాఖ, అనేక సంస్థలు పనిచేస్తున్నాయని ఆమె తెలిపారు. లైంగిక వేధింపులు నిరోధించాలని మౌత్ టు మౌత్‌తో పాటు, విస్తృత ప్రచారం జరగాలని




మూడవ అదనపు గౌరవ న్యాయమూర్తి, చైర్ పర్సన్ పి.శ్రీ సత్యా దేవి కోరారు. ఈ సమావేశంలో గౌరవ న్యాయమూర్తులు బి అప్పల స్వామి, ఏ పవన్ కుమార్, జి సురేష్ బాబు, డి ధన రాజు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంటు యం.వి రమణారావు, జిల్లా ఐసిడియస్ అధికారి బి.సుజాత రాణి, విద్యాశాఖ సహాయ సంచాలకులు కె.సంధ్య, ఆర్డీవో కార్యాలయం ఏవో ఏ.శివ కృష్ణ, ఆర్టీసీ పర్సనల్ ఆఫీసరు యల్.గీతావాణి, కన్జ్యూమర్స్ అసోసియేషన్ ప్రెసిడెంటు వి.కరుణాకరరావు, వివిధ శాఖల సూపరిడెంట్లు, మహిళా ఉద్యోగులు, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కోర్టుల ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం



**నరసాపురం, మేజర్‌న్యూస్:**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు నరసాపురం మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం కోర్టుల్లో పనిచేస్తున్న న్యాయ సిబ్బందికి, న్యాయవాదులకు, న్యాయవాద గుమాస్తాలకు గవర్నమెంట్ ఏరియా ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.. బి పి,డయాబెటిస్, హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పదవ అదనపు జిల్లా జడ్జి సంస్థ ఛైర్మన్ పి విజయ దుర్గ, సీనియర్ సివిల్ జడ్జి వై . శ్రీనివాసరావు, 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె శ్రీనివాస్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పాల్గొన్నారు.

## సబ్ జైలును సందర్శించిన మేజిస్ట్రేట్



**నరసాపురం,మేజర్‌న్యూస్** :మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ శనివారం స్థానిక సబ్ జైలును సందర్శించి ముద్దాయిల కేసు వివరాలను అడిగి తెలుసుకు న్నారు. న్యాయవాదిని ఏర్పాటు చేసుకునే ఆర్థిక స్తోమత లేని వారికి సంస్థ తరపున ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని చెప్పారు. ముద్దాయిలకు అందుతున్న భోజన సదుపాయా లను అడిగి తెలుసుకున్నారు. వంట గదిని, భోజనాన్ని, జైలు పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తితో పాటు ఉచిత న్యాయవాది కె శిరీష, జైలు సూపరింటెండెంట్ టి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## పోరాడుతాం – సాధిస్తాం

కొనసాగుతున్న అంగన్వాడీ కార్యకర్తల ఆందోళన



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** పోరా దుతాం తమ డిమాండ్లు సాధించు కుంటాం అంటూ అంగన్వాడీ కార్యకర్తలు 40వ రోజు సమ్మెలో శనివారం పాల్గొన్నారు. శిబిరం వద్ద శుక్రవారం గుండెపోటుతో మృతి చెందిన అంగన్వాడీ కార్యకర్త శాంతి కుమారి మృతికి సంతాపం తెలిపి కొద్దిసేపు మౌనం పాటించారు. అనంతరం 40 రోజుల సమ్మెను అంకెల రూపంలో కూర్చుని నిరసన తెలిపారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా జాతీయ రహదారిపై గంట సేపు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు రామ్మోహన్ ప్రజా సంఘాల నాయకులు ఎన్ వి అప్పారావు సిఐటియు మండల కార్యదర్శి చిట్టి బొమ్మ కొండలరావు మాట్లాడుతూ 40 రోజులుగా ప్రభుత్వ మొద్దు నిద్రపోతూ అంగన్వాడీలను నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. రానున్న రోజుల్లో అంగన్వాడీల సమ్మె పరిష్కరించకపోతే దేశవ్యాప్త ఉద్యమం రూపు దాల్చుకుంటుందని హెచ్చరించారు. అంగన్వాడీలను నిర్లక్ష్యం చేస్తున్న జగన్మోహన్ రెడ్డికి పోయేకాలం దాపురించిందని హెచ్చరించారు. అంగన్వాడి వర్కర్స్, హెల్పర్ సీనియర్ నాయకులు ఆమరణ నిరాహార దీక్ష చేసిన ప్రభుత్వ స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. అంగన్వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జ్యోతి, ఉర్ల మణి, భూలక్ష్మి, అరుణ, ఝాన్సీ, చిలకమ్మా, పూర్ణావతి, వరలక్ష్మి, రాధిక, వీరలక్ష్మి, అరుణ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలు ప్రధాన రహదారిపై రాస్తారోకో



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** గ్రామంలోని శనివారం ఉదయం అంగన్వాడీలు గ్రామ ఎమ్మార్వో ఆఫీస్ వద్ద నుండి ప్లే కార్డులు పట్టుకుని ప్రభుత్వంపై నినాదాలు చేస్తూ అంబేద్కర్ కూడలికి చేరుకొని కొన్నిలో ప్రధాన రహదారిపై సిఐటియు ఆధ్వర్యంలో మానవహారముగా ఏర్పడి రాస్తారోకో నిర్వహించారు. 40 రోజుల నుండి సమ్మె చేస్తున్న ప్రభుత్వం ముద్దు నిద్ర పోతూ నిర్లక్ష్యం చేస్తుందని వారు విమర్శించారు. అంగన్వాడీల సమ్మెతో దేశంలో ప్రభుత్వం పరువు పోతుందన్నారు. సమస్యల పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో దేశవ్యాప్తఉద్యమం రూపు దాల్చుకుంటుందన్నారు.

# అసత్య ప్రచారాలు నమ్మొద్దు



**కొయ్యలగూడెం,మేజర్ న్యూస్ :** అసత్య ప్రచారాలు, తప్పుడు కథనాలు నమ్మొద్దని, వాస్తవాలు వక్రీకరించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పరింపూడి గ్రామపంచాయతీ సర్పంచ్ ముప్పిడి విజయ కుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విజయ కుమారి మాట్లాడుతూ ఇటీవల ఒక పత్రికలో పరింపూడి గ్రామ పంచాయతీకి సంబంధించిన 50 ఏళ్ల నాటి స్థలం కబ్జాకు గురైందని,సర్పంచ్, ఉప సర్పంచ్ కలసి రూ.6 లక్షలకు విక్రయించారని అసత్య కథనం వ్రాసి తప్పుడు ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి తప్పుడు కథనాన్ని ఖండిస్తున్నట్లు ఆమె తెలిపారు.

ఎటువంటి అవినీతికి పాల్పడకుండా పరింపుడి గ్రామపంచాయతీ ప్రజలకు తమ సేవలు అందిస్తు పరిపాలన కొనసాగిస్తుంటే ఒక దళిత మహిళనైన నన్ను చిన్న చూపు చూస్తూ లేనిపోని కథనాలు, నిందారోపణలు పత్రికలో పొందుపరచటం సరైన విధానం కాదన్నారు. 50 ఏళ్ల నాటి స్థల విషయం లో తమ జోక్యం లేదని దాని పై ఎటువంటి విషయాలు తమకు తెలియదన్నారు. బహిరంగంగా ఎటువంటి చర్చ కైనా సిద్ధమన్నారు. నిరాధరమైన ఆరోపణలతో స్వయంగా సర్పంచ్ అయిన తనను వివాదం లోకి లాగి తప్పుడు వార్త ప్రచురించారని, దీనిని చట్టపరంగా ఎదుర్కొంటామని హెచ్చరించారు. సాక్షాఆధారాలు ఉంటే తన ముందుకు తీసుకురావాలని లేనిపోని రాతలు రాసి గ్రామంలో తమను అల్లరి చేయడం పత్రికా విలేఖరికి సరికాదని ఆమె అన్నారు. పత్రికలో కథనం రాసి వివిధ వాట్సప్ గ్రూపులలో ఫార్వర్డ్ చేయడం పట్ల తనను మనోవేదనకు గురి చేసిందని ఈ విషయాన్ని సంబంధిత,ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

# నరసాపురంలో అంగన్వాడీలు రాస్తారోకో




**నర్సాపురం, మేజర్ న్యూస్ :**సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి ఉద్యోగులు చేపడుతున్న సమ్మె 40వ రోజు కు చేరుకున్నది. ఈ సమ్మెకు సంఘీభావంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో రాస్తోరోకు నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంసందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ 40 రోజుల నుండి అంగన్వాడీలు సమ్మె చేస్తున్న ఈ రాష్ట్ర ముఖ్యమంత్రికి కనిపించట్లేదా వినిపించట్లేదా? నోరు మూగబోయిందా శరీరం చలనం కోల్పోయిందా అంటూ ముఖ్యమంత్రి వైఖరిని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో అంగన్వాడీల ద్వారా బాలింతలు,గర్భిణీలు,చిన్నారులు సుమారు 30 లక్షల మంది సేవలను అందుకుంటున్నారన్నారు. మహిళలైనా అంగన్వాడీలు రోడ్డుపై కొచ్చి 40 రోజులైనా గాని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్లక్ష్య వైఖరిని రానున్న కాలంలో ప్రజలు తిప్పుకొడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులు మహిళలని చూడకుండా వారి న్యాయమైన కోరికలను ముఖ్యమంత్రి పరిష్కరించకుండా మహిళా ఉద్యోగులను చిన్నచూపు చూడటం తగదన్నారు. ఎన్నికల ముందు నా అక్క చెల్లెలు అంటూ తల మీద చెయ్యి పెట్టి దీవించి ఓట్లు అడిగిన జగన్మోహన్ రెడ్డి వారికి ఇచ్చిన హామీలు అమలుచేయడానికిఎందుకునిర్లక్ష్యమని ప్రశ్నించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కవురు పెద్దిరాజు మాట్లాడుతూ రాష్ట్రంగా ఉన్న అంగన్వాడీల్లో ఎక్కువ శాతం దళిత మైనార్టీ వెనకబడిన తరగతుల వారితోపాటు నూటికి నూరు శాతం మహిళలే అని అన్నారు. దళితులను ఉద్ధరిస్తాము మహిళా సాధికారత సాధిస్తామంటూ భారత రాజ్యాంగనిర్మాతఅంబేద్కర్‌సాక్షిగా మాట్లాడుత న్న ముఖ్యమంత్రి ఆచరణలో అంగన్వాడీ మహిళా ఉద్యోగుల పట్ల నియంతృతంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వారిపైన ఎస్మా ని ప్రయోగించడం దేనికి నిదర్శమని ప్రశ్నించారు. తక్షణం అంగనవాడిల న్యాయమైన కోరికలను పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో సమ్మె ముందుకు సాగుతుందన్నారు. సిఐటియు నాయకులు పొన్నాడ రాము,పొగాకు నారాయణరావు, నోములకొండ, పొన్నాడ మల్లేష్, రైతు సంఘం నాయకులు పిల్లి కామేశ్వరరావు,గుబ్బల చిన్ని,కడలి రవి,వాసా రామలింగం తదితరులు పాల్గొన్నారు.

## మంజూరైన పనులు త్వరితగతిన పూర్తి చేయాలి.. ఎంపీపీ సోనీ




**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని వివిధ గ్రామాల్లో మంజూరైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీపీ మైలబత్తుల సోనీ అన్నారు. శనివారం మండల పరిషత్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన సోనీ మాట్లాడుతూ వివిధ గ్రామాల్లో 100 స్మశాన వాటికలు అభివృద్ధికి ఒక్కొక్క దానికి రూ 14 లక్షలు చొప్పున మంజూరైనట్లు తెలిపారు. అనేక గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వ విప్ ముదునూరి ప్రసాద్ రాజు నిధులు మంజూరు చేయించారని, ఆ పనులను ఈనెల ఆఖరునాటికి పూర్తి చేయాలన్నారు.

వివిధ గ్రామాల్లో ఉన్న సమస్యలపై పలువురు సర్పంచులు మాట్లాడారు. జడ్పిటిసి బొక్కా రాధాకృష్ణ, వైష్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు మాట్లాడుతూ ముదునూరి ప్రసాదరాజు చొరవతో ఎన్నో పనులు మంజూరయ్యాయని, తొందరగా పూర్తి చేసుకుంటే బిల్లులు చెల్లించే దుకు అవకాశం ఉంటుందన్నారు. ఎన్నికల సమయం కావడంతో పనులు పూర్తి చేసేందుకు తొందర పడాలని వారన్నారు. ఆ గృహ నిర్మాణ శాఖ ద్వారా 2040 ఇల్లు నిర్మించుకునేందుకు ప్రతిపాదనలు పంపమని మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తామని ఆ శాఖ డిజి తెలిపారు. వివిధ పనుల పురోగతిపై ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ లోకేష్, పంచాయతీరాజ్ ఏఈ నాగేశ్వరరావు, ఎలక్ట్రికల్ ఏఈలు వివరణ ఇచ్చారు. ఎంపీడీవోవీకే వీరభద్రరావు, పంచాయతీలవిస్తరణాధి కారి ఆంజనేయ శర్మ,వాసు,సురేష్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా నాగ బుజ్జి



తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:ఎస్‌సి.ఎస్‌టి హక్కుల పరిరక్షణ, అత్యాచారాల నిరోధక చట్టం ప్రభుత్వ అమలు నిఘా పరివేక్షణ సబ్ డివిజన్ కమిటీ ( ప్రభుత్వ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ) సభ్యునిగా ఆదర్శ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ ప్రెసిడెంట్ రొక్కాల నాగ బుజ్జిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.

ఆర్డీవో కె.చెన్నయ్య శుక్రవారం ప్రభుత్వ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా రొక్కాల నాగ బుజ్జిని నియమించిన ప్రభుత్వ ఉత్తర్వులు అందజేశారు. ఆర్డీవో కార్యాలయము ప్రభుత్వ అధికారులు రొక్కాల నాగ బుజ్జికి శు భాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా నియమితులైన రొక్కాల నాగ బుజ్జి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌కి,ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణకు , ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి , జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌కి , ఆర్డీవో చెన్నయ్యకు , ప్రభుత్వ అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.

## ఫిబ్రవరి 14 వరకు రోడ్డు భద్రతా మాసోత్సవాలు

– ప్రమాదాల నివారించడమే ప్రథమ లక్ష్యం



**భీమవరం,మేజర్ న్యూస్ :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా మాసోత్సవాలు ఫిబ్రవరి 14 వరకు కొనసాగుతాయని రోడ్డు ప్రమాదాలను నివారించడం, రోడ్డు ప్రమాదాల వలన మరణాలు జరగకుండా చూడటం ప్రధాన ఉద్దేశం గా ఈ నెల రోజులపాటు ఈ రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పశ్చిమగోదావరి జిల్లా రవాణా అధికారి అడ్డగడ వీరయ్య చౌదరి తెలిపారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రమాద, డ్యామేజ్ రికార్డు ఉన్న డ్రైవర్ల అందరికీ కౌన్సిలింగ్ నిర్వహిస్తామని,దూర ప్రాంత సర్వీసులు తిరిగే డ్రైవర్లకు తగిన సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. డ్రైవర్లకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు జరిగినది లేనిది నిర్ధారించుకోవడం,బ్రీత్ అనలైజర్స్ తో ఉద్యోగులకు పరీక్షలు చేయిస్తామని తెలిపారు. బస్సుల ఫిట్నెస్ పరీక్షించడం, బ్రేకులు లైట్లు వైపర్లు తదితర వాటిని మంచి కండిషన్లో పెట్టడం జరుగుతుందన్నారు. రూట్ మ్యాప్ లను తయారుచేసి యాక్సిడెంట్ స్పాట్ ల గురించి అవగాహన కల్పిస్తామన్నారు. ఫిబ్రవరి 14న ప్రమాద రహిత డ్రైవర్లను సత్కరించి అవార్డులను అందజేయడం జరుగుతుంది. రోడ్లపై ప్రమాదాలను నివారించే ఉద్దేశంతో తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని నాలుగు డిపోలలో ఇప్పటికే ప్రారంభించామని చివరి రోజున జిల్లా కేంద్రమైన భీమవరంలో ముగింపు కార్యక్రమం జరుగుతుందనిఆయన తెలిపారు.

## తణుకులో 80 అడుగుల భారీ రాముడి కటౌట్



**తణుకు,మేజర్ న్యూస్ :** అయోధ్య రామయ్య వైభవ యాత్రలో నియోజకవర్గ ప్రజలందరూ పాల్గొనాలని హిందూ వాహిని సభ్యులు,బిజెపి నాయకులు పసుపులేటి వెంకట రామారావు కోరారు. అయోధ్య రాముని ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని పురస్కరించు కొని తణుకు పట్టణంలో 80 అడుగుల ఎత్తైన శ్రీ రాముని కట్ అవుట్ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటుందన్నారు. అయోధ్య రామ మందిర విగ్రహ ప్రాణ ప్రతిష్ట ఎన్నో ఏళ్ల కల సహకారమవుతున్న సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం మూడు గంటల నుండి పట్టణంలో అత్యంత శోభాయమానంగా, కనీవినీ ఎరుగని రీతిలో అత్యంత భారీగా నిర్వహిస్తున్న శ్రీ అయోధ్య రామ వైభవ యాత్ర లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. ఆదివారం పట్టణమంతా శ్రీరామ నామస్మరణతో తరిస్తూ శ్రీ అయోధ్య రామ వైభవ యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట బిజెపి పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు రావూరి సుధ, జిల్లా ఉపాధ్యక్షులు నరిశే సోమేశ్వరరావు,హిందూ వాహిని సభ్యులు బెజవాడ తణుకు పట్టణ కార్యదర్శి బొల్లాడ నాగరాజు, తణుకు పట్టణ ఉపాధ్యక్షులు మంగరా నాగేశ్వరరావు, చంద్రమౌళి ఉన్నారు.

## 'రా కదలిరా' జయప్రదం చేద్దాం
## బడేటి చంటి పిలుపు



**ఏలూరు,మేజర్‌న్యూస్** :రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజాకంతక పాలనకు చరమగీతం పాడేందుకు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు చేపట్టిన రా కదలిరా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ బడేటి చంటి పిలుపునిచ్చారు. ఏలూరు పవర్‌పేటలోని టిడిపి కార్యాలయంలో ఈ నెల 29వ తేదీన ఉంగుటూరు నియోజకవర్గం బీమడోలులో జరిగే రా కదలిరా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు అచరణ సాధ్యం కాని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన సైకో జగన్ రాష్ట్ర ప్రజలకు నరకాన్ని చూపించారని, రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఆయన ధ్వజమెత్తారు. అవినీతి సొమ్ముతో మళ్ళీ గద్దెనెక్కేందుకు వైసిపి ప్రయత్నిస్తోందని, అరాచక ప్రభుత్వానికి తగిన బుద్ది చెప్పేందుకు ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చంద్రబాబు నిర్వహిస్తున్న రా కదలిరా సభలు అనూహ్యమైన రీతిలో విజయవంతం కావడంతో వైసిపి నాయకులు, సీఎం జగన్‌లో వణుకు పుడుతోందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చారని, రానున్న ఎన్నికల్లో వైసిపికి ఘోర పరాభవం తప్పదని బడేటి చంటి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన ఏలూరు లో నిర్వహిస్తున్న ప్రజా సంకల్ప యాత్ర బ్రోచర్, పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు.

సూర్య
పశ్చిమ గోదావరి
ఆదివారం
21 జనవరి 2024


# బొలిశెట్టి సమక్షంలో చింతపల్లిలో 50 మంది జనసేనలో చేరిక



పెంటపాడు, మేజర్ న్యూస్‌బీ తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం చింతపల్లి గ్రామ నుండి మండల అధ్యక్షుడు పుల్లా బాబి అధ్యక్షతన కొండపల్లి నాగు, కోటిచుక్కల దర్గారావు ఆధ్వర్యంలో యిందుకూరి రామరాజు, వేములమంద శ్రీమన్నారాయణ (శివరాజు), యిందుకూరి శింగరాజు, వేములమంద పుల్లంరాజు, నడుంపల్లి సుబ్బరాజు గార్లు వారి అనుచరులతో సుమారు 50 మందితో తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ సమక్షంలో జనసేన పార్టీలో జాయిన్ అయ్యారు. బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా సేవకులు శివరాజు, రామరాజు గార్లు జనసేన పార్టీ లో జాయిన్ అవ్వడం చాలా సంతోషంగా ఉంది. ఎందుకంటే వారు పేదలకు పొలాలు పంచి ఇవ్వడం, అలాగే ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారికి సేవ చేయడం నాకు చాలా అనందం కలిగించింది అని అన్నారు. ఈ కార్యక్రమం లో బుద్దన బాబులు, చెరుకూరి జగత్ సోమశేఖర్, కసిరెడ్డి కన్నయ్య ద్వారబంధం సురేష్, నరాల శెట్టి సంతోష్ కుమార్, ఏనుగు ముసలయ్య, జనసైనికులు పాల్గొన్నారు.

# షర్మిల ప్రమాణ స్వీకారోత్సవానికి పెద్ద ఎత్తున తరలి రావాలి



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :**రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఆదివారం వై.ఎస్.షర్మిల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, వైఎస్ రాజశేఖర రెడ్డి అభిమానులు తరలి రావాలని రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి గురునాధరావు శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

జంగారెడ్డిగూడెం పట్టణం నుండి 150 కార్లతో ప్రదర్శనగా ఏలూరు పార్లమెంట్ తరపున వెళ్తున్నట్లు పేర్కొన్నారు.షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని గురునాధరావు ఆశాభావం వ్యక్తంచేశారు.ఏలూరు జిల్లా లో ఉన్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వైఎస్ అభిమానులు ఈ కార్యక్రమానికి తరలి రావాలని కోరారు.

# ఎస్‌హెచ్‌జి గ్రూపులతో ఎంఎస్ఎంఇ యూనిట్ల స్థాపన

**– అధికారులకు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆదేశం**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్వయం సహాయక సంఘాల్లో వున్న గ్రూపులతో చిన్న మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు.స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో శనివారం మెప్మాకు సంబంధించిన స్లమ్ లెవెల్ ఫెడరేషన్, టిఎల్ఎఫ్ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో సంఘ సభ్యులతో యూనిట్ల స్థాపన, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు నగరంలో ఉన్న రెండు టిఎల్ఎఫ్ గ్రూపులు ఒకోక్క గ్రూపు కనీసం 5 చొప్పున ఉపాధియూనిట్లు స్థాపించేందుకు కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. నాలుగు నెలలు కాలంలో ఆయా యూనిట్లను స్థాపనకు అవసరమైన ప్రణాళికను సిద్ధం చేసుకొని తొలుత ఒక నెలలోపు యూనిట్ల స్థాపనకు అవసరమైన స్థల సేకరణ, మరో 3 నెలల్లో యూనిట్లు గ్రౌండింగ్ చేయాలన్నారు. అదే విదంగా టిఎల్ఎఫ్, ఎస్ ఎల్ ఎఫ్ సభ్యులకు ఆదాయం వచ్చే ఉపాధియూనిట్లపై శిక్షణ అవగాహనను జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా నిర్వహించాలన్నారు.జిల్లాలో మెప్మాద్వారా సుమారు రూ.225 కోట్లు రుణాలు అందించడం జరిగిందని అయితే ఆసొమ్ము వివిధ ఉపాధియూనిట్ల నెలకొల్పేవిషయంపై శ్రద్ధపెడితే మరింత ఆర్ధిక పురోగతి సాధించవచ్చున్నారు. అనంతరం ఇటీవల సామాజిక సమత సంకల్పం కార్యక్రమంలో బాగంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సర్టిఫికెట్లను బహూకరించారు.ఈ సమావేశంలో మెప్మా పిడి బి. ఇమ్మానియేల్,జిల్లా పరిశ్రమల కేంద్రం ఎడి సుమధురవాణి, నగరపాలక సంస్థ కమీషనరు ఎస్. వెంకటకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అడుగడుగునా సమస్యలతో సతమతమవుతున్న ఏలూరు

**– వెంటనే డ్రైన్ శుభ్రపరచక పోతే ధర్నాకు జనసేన సిద్ధం**

**– రెడ్డి అప్పల నాయుడు ధ్వజం**

**ఏలూరు,మేజర్ న్యూస్ :**ఏలూరు నియోజకవర్గంలో అసమర్ధుడైన ఎమ్మెల్యే ఉండటం వలన మురుగు డ్రైనేజీల సమస్యలు తలెత్తాయని, డ్రైనేజీ లో ఎప్పటికప్పుడు మురుగు తీయకపోవడం వలన ఆ మురుగు నీరు రోడ్డు మీదకు వచ్చే పరిస్థితి ఏర్పడిందని రెడ్డి అప్పల నాయుడు విమర్శించారు. 11 వ డివిజన్ దక్షిణపు వీధిలో పర్యటనకు వచ్చిన ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకునే ఎమ్మెల్యే ఆళ్ల నాని ఏలూరు నగరంలోని డివిజన్ లో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చలేదని, మౌలిక సదుపాయాలు కల్పించలేదని ఎమ్మెల్యేని,మేయర్‌ని డివిజన్ కార్పొరేటర్‌లను ప్రజానీకం అందరూ నిలదీసి ప్రశ్నించాలని సూచించారు. ఏలూరులో 3సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన ప్రజా సమస్యలను ఏమాత్రం పట్టించుకోకుండా నిద్రమత్తులోనే ఉంటున్నారని, ఆయన రాజకీయ భవిష్యత్తుకు ఇవే చివరి రోజులు అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని రెడ్డి అప్పలనాయుడు హెచ్చరించారు. 11 వ డివిజన్ లోని దక్షిణపు వీధిలో



గత 20 రోజులుగా వేరుసెనగ ఫ్యాక్టరీ వద్ద మురుగు డ్రైన్ బ్లాక్ అవడం జరుగుతుంది. ఏలూరు నియోజకవర్గంలో వివిధ రకాల పార్టీలు వారు కట్టే ఫ్లెక్సీలను తొలగించడానికి పనిచేసే మున్సిపల్ సిబ్బంది, ఈ చెత్తను మురుగు డ్రైన్‌ను శుభ్రపరచడానికి ఎందుకు పనిచేయడం లేదని ప్రశ్నించారు.మున్సిపల్ అధికారులు సరైన సమయంలో స్పందించకపోతే జనసేన పార్టీ తరపున ధర్నాకు దిగుతామని రెడ్డి అప్పల నాయుడు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీనరేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్ తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా ముగిసిన మహాపాదయాత్ర





**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** శనివారం తెల్లవారుజామున 4 గంటలకు పెనుమంట్ర పరిసర గ్రామాల నుండి తేతలి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో 300 మంది భక్తులు వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయంకీ బయలుదేరారు సుమారుగా 45 కిలోమీటర్లు ఈ పాదయాత్ర సాగి స్వామివారిని దర్శించుకుంటం జరిగిందనిసుధీర్ రెడ్డి తెలిపారు, ఈ పాదయాత్రలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు ఈ పాదయాత్రలో పాల్గొనే భక్తులకు ఏ విధమైన ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు పాదయాత్ర చేసి వొచ్చిన భక్తుల కు ఉదయం అల్పాహారం గండి శ్రీనివాసరావు మధ్యాహ్నం భోజనాలు మల్లిపూడి గ్రామానికి చెందిన గుడిమెట్ల గంగాధర్ రెడ్డి సాయంత్రం టిఫిన్స్ నల్లిమిల్లి గణపతి రెడ్డి, కొవ్వూరి కనికి రెడ్డి వాటర్ బాటిల్స్ సత్తి ఆనంద్ రెడ్డి తిరుగు ప్రయాణం బస్సులు ఆచంట ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు ప్రత్యేక దర్శనం ఏర్పాటు కొత్తపేట ఏం ఎల్ ఏ చిర్ల జగ్గి రెడ్డి చేశారు, మార్గమధ్యలో పాదయాత్ర చేస్తున్న భక్తులను జగ్గి రెడ్డి కలిసి జాగ్రత్తలు తెలిపారు, సహాయ సహకారాలు అందించినటువంటి శ్రీరంగనాథరాజు కి పాదయాత్ర చేసిన భక్తులుకు తేతలి సుధీర్ రెడ్డి కృతజ్ఞతలుతెలిపారు, ఇంత పెద్ద ఎత్తున దిగ్విజయం కావడానకి సహకరించిన పెనుమంట్ర పరిసర గ్రామ ప్రజలకు పెనుమంట్ర యువకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులు అందరికీ కృతజ్ఞతలుతెలుపుతునని సుధీర్ రెడ్డి అన్నారు, ఈ పాదయాత్రలో పెనుమంట్ర, బ్రాహ్మణ చెరువు నత్తా రామేశ్వరం, గరువు, జుత్తిగ, వీ వి పాలెం, ఆలమూరు, మల్లిపూడి, మార్టేరు, అయినపర్రు, ఏలేటిపాడు, గ్రామ ప్రజలు పాలుగోన్నారు పాదయాత్రకు, సహకారం అందించినచెరుకువాడ శ్రీ రంగనాథరాజు కి,వారి తనయుడు, చెరుకువాడ నరేష్ కి సుధీర్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ప్రోస్తోడాంటిస్ట్ దినోత్సవం
## సాధారణ ప్రజలకు ప్రయోజనకరం

**22నుండి తీసి పెట్టుకునే పళ్ళ సెట్లు ఉచితం**



**పెదవేగి,మేజర్ న్యూస్:** ప్రోస్తోడాంటిస్ట్ దినోత్సవం వేడుకల సందర్భంగా దుగ్గిరాల సెయింట్ జోసెఫ్ దంత కళాశాలలో కృత్రిమ దంతాలు అమర్చే విభాగం సాధారణ ప్రజలకు ప్రయోజనకరంగా ఉండటం కోసం కళాశాల యాజమాన్యం కొన్ని ఉచిత వైద్య సేవలు అందిస్తుంది. కృత్రిమ దంతాలు అమర్చే విభాగంలో రోజువారి అందించే చికిత్సలు కృత్రిమ పూర్తి పళ్ళు సెట్,పింగాణి క్యాపులు, జిర్కోనియం క్యాపులు, మెటల్ క్యాపులు, ఇంప్లాంట్ చికిత్స ముఖ భాగాల పునః సృష్టి ,పూర్తి నోటి పునరావసం వంటి చికిత్సలు జనవరి 22వ తేదీ నుండి 31 జనవరి వరకు అన్ని రకాల తీసి పెట్టుకునే పళ్ళు సెట్లు ఉచితంగా చేయబడునని మరియు మిగిలిన స్థిర చికిత్సలపై 50శాతం రాయితీ ఎవ్వనున్నారు.కావున ఈ తేదీలలో కృత్రిమ దంతాలు అమర్చే విభాగాన్ని సందర్శించి అవసరమైన వారు ఉచిత వైద్య సేవలు పొందడానికి నమోదు చేసుకోవాలని డిపార్ట్మెంట్ హెచ్ఓడి డాక్టర్ సీతారాం ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఫాదర్ జి మోజేష్, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం స్లేవరాజు, పిడి ఎన్ నల్లయ్య కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీల రాస్తారోకో





**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** అంగనవాడి కార్యకర్తలు ముదినేపల్లి వైజంక్షన్ వద్ద కొద్దిసేపు రాస్తారోకో నిర్వహించారు. ముదినేపల్లి రెవెన్యూ కార్యాలయం వద్ద 40వ రోజు సమ్మెలో పాల్గొన్న అంగన్వాడీలు ర్యాలీగా బయలుదేరి రాస్తారోకోలో పాల్గొన్నారు. తమ డిమాండ్లు వెంటనే పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. కనీస వేతనం రూ 26 వేలుకు పెంచాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని , ఏదైనా కారణంతో మృతి చెందితే తమ కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలని, ప్రధాన డిమాండ్లు పరిష్కరించకుండా ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తున్నారన్నారు. పోలీసులు రంగప్రవేశం చేసి రాస్తారోకోను విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ సిఐటియు కార్యదర్శి కె గోపి, అంగన్వాడీల నాయకులు పెనుమాల మణి , సూరపనేని అరుణ, బండి పద్మ , రిబ్కా , రమణి , భాగ్యలక్ష్మి ,తులసి ,హైమావతి, నాగమణి , అన్నపూర్ణ తదితర అంగన్వాడి కార్యకర్తలు , సహాయకులు పాల్గొన్నారు.

# మాజీ ఎంఎల్ఎ 'చిన్నం' రామకోటయ్య గృహప్రవేశం

చాట్రాయి,మేజర్ న్యూస్: మాజీ శాసనసభ్యులు చిన్నం రామకోటయ్య గృహప్రవేశానికి అభిమానులు పోటెత్తారు పెద్ద ఎత్తున వాహనాల రాకతో బూరుగగూడెం కోలాహలంగా మారింది.శనివారం చాట్రాయి మండలం బూరుగగూడెం గ్రామంలో నూజివీడు మాజీ శాసనసభ్యులు చిన్నం రామకోటయ్య సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి మంగళ వాయిద్యాలు వేదమంత్రాలు నడుమ కీర్తిశేషులు గడ్డం సత్యనారాయణ రెడ్డి ఇంట్లో గృహప్రవేశం చేశారు.2009లో తెలుగు దేశం పార్టీ నూజివీడు శాసనసభా స్థానం నుంచి పోటీ చేసి రాజశేఖర్ రెడ్డి ప్రభంజనంలో ప్రతాప్ అప్పారావు పై విజేతనం ఎగురవేసి శాసనసభ్యుడిగా ఎన్నికైన విషయం తెలిసినదే . త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో నూజివీడు నుంచి మరోసారి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడానికి పావులు కదుపుతున్న రామకోటయ్య చింతలపూడి ఎత్తిపోతల పథకం పై జగనన్నకు గుర్తు చేద్దాం కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంలో అధికార పార్టీకి చెందిన ప్రముఖ వ్యక్తులు రామకోటయ్యను చులకనగా మాట్లాడడంతో పట్టుదలతో తాను బూరుగగూడెం కేంద్రం గానే రాజకీయ కార్యకలాపాలు నిర్వహిస్తానని ప్రకటించారు. దానికి అనుగుణంగానే రాజకీయ చారిత్రక నేపథ్యం కలిగిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విస్సన్నపేట సమితి మాజీ అధ్యక్షులు కీర్తి శేషులు గడ్డం సత్యనారాయణ రెడ్డి ఇంటిని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసి సకుటుంబ సపరివార సమేతంగా



సాంప్రదాయ బద్దంగా గృహప్రవేశం చేశారు. కార్యక్రమంలో నూజివీడు ఎఎం సి మాజీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు టిడిపి నూజివీడు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెరుకూరు దుర్గాప్రసాద్ టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మందపాటి బసవారెడ్డి చాట్రాయి మాజీ ఎంపీటీసీ అంబటి చంటి రామకోటయ్య అనుచరులు చిన్నంపేట మాజీ సర్పంచ్ నాగమల్లేశ్వరరావు సృజన రావు ముగలపాటి శ్రీనివాసరావు నరసింహారావు పాలెం మాజీ ఎంపిటిసి సుబ్బారెడ్డి చీపురుగూడెం మాజీ ఎంపిటిసి మేకలచందు సీనియర్ నాయకులు రతికంటి రామచంద్రరావు తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# ఏలూరు నగరంలో ఓటింగ్ శాతం పెరగాలి

**ఇది కనీసం 80 శాతం ఉండాలి**

**జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్**



**ఏలూరు,మేజర్‌న్యూస్:**ఓటుహక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పేర్కొన్నారు.స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో శనివారం నగరంలోని మెప్మా గ్రూపులకు సంబంధించిన మహిళలలతో ఓటరుగీ నమోదు, ఓటుహక్కు వినియోగంపై నిర్వహించిన స్వీప్ కార్యక్రమంలో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ముఖ్య అతిదిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిర్భయంగా తమ ఓటుహక్కును వినియోగించుకున్నప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందన్నారు. ప్రజాస్వామ్యానికి దిక్చూచి అయిన ఓటును వినియోగించుకోవడం ప్రజల ప్రధమ కర్తవ్యమని ఆయన్ స్పష్టం చేశారు. అప్పుడే దానికి సార్ధకతవుంటుందన్నారు. జిల్లాలో గత ఎన్నికల్లో 86 నుంచి 88 శాతం పోలింగ్ జరిగినప్పటికీ ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో 67 శాతం మాత్రమే పోలింగ్ నమోదైయిందన్నారు. అయితో ఈ విడత ఈపోలింగ్ శాతం కనీషం 80 శాతం ఉండేలా ఓటర్లను చైతన్యం పరచవలసిన అవసరం ఉందన్నారు. ఓటుహక్కు వినియోగించుకునేందుకు మొగ్గుచూపని వర్గాలను గుర్తించి వారిని అవగాహన పరచాలన్నారు. ఇందులో భాగంగా పరిశ్రమలు, వాణిజ్య సంస్థల్లో పనిచేసే కార్మికులు ఓటుహక్కు వినియోగించుకునేందుకు వారికి పోలింగ్ రోజులన కొంతసమయం వెసులుబాటు ఇచ్చేలా ఆయా యజామాన్యాలతో సంప్రదించడం జరుగుతుందన్నారు. అపార్ట్ మెంట్లు, ఇతర జనసంద్రత ఉన్న కాలనీల్లో ప్రతినిధులతో మాట్లాడి అక్కడ నివశిస్తున్న ప్రజలు ఓటుహక్కు వినియోగించుకొనేలా చైతన్య పరచాలన్నారు. ఈ విషయంలో స్వయం సహాయక సంఘ సభ్యులకు కూడా తెలియజేయాలన్నారు. జనవరి 22వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రకటించబడుతుందన్నారు. ఈ జాబితాలను ప్రతి పోలింగ్ కేంద్రంలో ప్రదర్శించడం జరుగుతుందని కావున ఓటర్లు తమ పేర్లు ఏపోలింగ్ కేంద్రంలో ఉన్నదీ లేనిదీ పరిశీలించుకోవచ్చున్నారు. చనిపోయిన వారిపేర్లు ఓటర్లజాబితా లోంచి తొలగించడం ద్వారా కూడా పోలింగ్ శాతంలో మార్పు ఉంటుందన్నారు. కొత్తవారిని కూడా నమోదు చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. సమావేశంలో మెప్మా పిడి బి. ఇమ్మానియేల్, నగరపాలక సంస్థ కమీషనరు ఎస్. వెంకటకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ, రైతు సంక్షేమశాఖ కేంద్ర కార్యదర్శితో జిల్లా కలెక్టర్ భేటీ

**పెదవేగి, మేజర్‌న్యూస్:** వ్యవసాయ, పర్యవరణ అనుకూలమైన, అవసరమైన పంటల వైవిద్యీకరణ ప్రోత్సహించే కార్యక్రమంలో బాగంగా శనివారం వ్యవసాయ, రైతు సంక్షేమ కేంద్ర కార్యదర్శి మనోజ్అహూజా తో కూడిన కేంద్ర బృందం ఏలూరు జిల్లా చేరుకుంది.ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ వై.ప్రసన్న వెంకటేష్ కేంద్ర కార్యదర్శి మనోజ్అహూజాకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.ఏలూరు జిల్లాలో ఆయిల్ ఫామ్ పంటసాగు పరిస్థితిని కలెక్టర్ కేంద్ర బృందం వారికి వివరించారు.దేశంలోనే అత్యధికంగా ఆయిల్ ఫామ్ పంటల సాగు జిల్లాలో జరుగుతుందన్నారు.ఈ సందర్భంగాపెదవేగిఆయిల్ ఫామ్ పరిశోధనాసంస్థను సందర్శించిన వ్యవసాయ, రైతు సంక్షేమ కేంద్ర కార్యదర్శి మనోజ్అహూజా, జాయింట్ సెక్రటరీ ఎకె సాహు, వ్యవసాయ కమీషనరు పికె సింగ్‌తో కూడిన కేంద్రబృందం ఆయిల్ ఫామ్ క్షేత్రస్థాయి అవగాహన, పరిశోధనా క్షేత్రాలు, సాంకేతిక విషయాలు, పంటసాగు, విస్తరణ, రైతుల పొలాల్లో సాగు వివరాలు, ప్రోసెసింగ్ సౌకర్యాలను తెలుసుకుంది. కార్యక్రమంలో జాతీయ ఆయిల్‌ఫామ్ పరిశోధనా సంస్థ డైరెక్టర్ డా.కె.సురేష్, ఏలూరు ఆర్డిఓ ఎన్ఎస్ కె ఖాజావలి, జిల్లా ఉద్యానశాఖ



అధికారి రామ్మోహన్, పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. అనంతరం బృందం ఆయిల్ ఫామ్ సర్సరీని, సీడ్ ల్యాబ్, సీడ్ గార్డెన్, మ్యూజియం, ల్యాబ్ లను పరిశీలించింది.అనంతరం ఆడమల్లి లోని గోద్రెజ్ ఆగ్రో వెట్ లిమిటెడ్, ఆయిల్ ఫామ్ తోటలను పరిశీలించారు. అనంతరం దూబచర్లలోని ఆయిల్ ఫామ్ నర్సరీలను పరిశీలించి ఎర్నగూడెం వెళ్లారు. క్షేత్రస్థాయిలో ఆయిల్ ఫామ్ సాగుచేస్తున్న రైతులతో వారు మాట్లాడుతూ పంటసాగులో పెట్టుబడి, దిగుబడి, సమస్యలు, యాజమాన్య పద్ధతులు, ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు.

# అయోధ్య శ్రీరాముని అక్షింతలు వితరణ కార్యక్రమం



తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్: అయోధ్య నుంచి వచ్చిన అక్షతలు వితరణ కార్యక్రమం తాడేపల్లిగూడెం పట్టణంలోని ఏలూరు రోడ్డులో గల బృందావన లాడ్జి వద్ద నుండి ప్రారంభమై కొబ్బరి తోట, మహంకాళి అమ్మ వీధి, ఈలి బాబులు వీదిలలో అక్షితల వితరణ కార్యక్రమం ఈతకోట భీమ శంకరరావు (తాతాజీ) బిజెపి తాడేపల్లిగూడెం నియోజకవర్గం కన్వీనర్ ఆధ్వర్యంలో నిర్వహించబదినది. ఈ కార్యక్రమానికి తాడేపల్లిగూడెం నియోజకవర్గం బిజెపి నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్ష్యులు నరిశే సోమేశ్వరరావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు కోట రాంబాబు, బిజెపి రాష్ట్ర ఓబిసి కార్యదర్శి అయినం బాలకృష్ణ గౌడ్, చిట్యాల రాంబాబు, రామగానీ సత్యనారాయణ, కంచుమర్తి నాగేశ్వరరావు, మారిసెట్టినరసింహ మూర్తి, డి శ్రీనివాస్ త్రిమూర్తులు, ఇమ్మని బెనర్జీ, ఎస్వీ రంగారావు, శ్రీశ్రీ పాండురంగారావు రామకృష్ణ, పృథ్వి, భీమవరపు వెంకటేశ్వర రావు, లచ్చిరెడ్డి సత్యనారాయణ, ఎలిసెట్టి జయప్రకాష్, లక్షి, తాడేపల్లిగూడెం పట్టణ మాజీ కౌన్సిలర్ శ్రీమతి మాదాసు సత్యవాణి పాల్గొని అక్షతలు వితరణ చేశారు.

## సంక్రాంతి కానుక అందించినందుకు నాదెండ్ల మనోహర్ అభినందనలు

**కైకలూరు, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరి లో శనివారం జన సేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ని కైకలూరు నియోజకవర్గ జన సేన పార్టీ సమన్వయకర్త బీ వీ రావు కలిశారు. ఈ సందర్భంగా బీవీ రావు సంక్రాంతి కానుక కైకలూరు నియోజకవర్గం లో పేద ప్రజలకు అందచేసిన కానుక గురించి తెలుసుకుని నాదెండ్ల మనోహర్ బివి రావుని అభినందించారు. జన సేన జనభేరి పాద యాత్ర భవిష్యత్తు గారంటీ మేనిఫెస్టో ని ప్రజల్లోకి తీసుకు వెళుతున్నందుకు బీ వీ రావుని మనోహర్ ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## రా కదలిరా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**భీమడోలు,మేజర్ న్యూస్ :** భీమడోలులో ఈనెల 29వ తేదీన నిర్వహించనున్న రా కదలిరా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిడిపి ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు కోరారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారన్నారు. ఈ మేరకు సమావేశం నిర్వహణపై చర్చించేందుకు శనివారం భీమడోలు లోని టిడిపి పార్టీ కార్యాలయంలో ఉంగుటూరు నియోజకవర్గ స్థాయి విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు కార్యక్రమానికి గన్ని వీరాంజనేయులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్యక్రమాన్ని విజయవంతం చేయటంలో టిడిపి తో పాటు మిత్రపక్షమైన జనసేన సైతం తన వంతు సహాయ సహకారాలు అందజేయాలని కోరారు. కార్యక్రమం జరిగే సమయానికి. ఉంగుటూరు నియోజకవర్గ పరిధిలో బాబు షూరిటీ –భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాలను పూర్తిచేయాలని టిడిపి కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు .టిడిపి కార్యకర్తలు జనసేనతో మిత్ర ధర్మాన్ని పాటించాలని సూచించారు. ఇదేవిధంగా టిడిపి కార్యకర్తలు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాల గురించి విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన టిడిపి ప్రముఖులు, జిల్లా స్థాయి నాయకులు ,పార్టీ పరిశీలకులు పలువురు హాజరయ్యారు.

## అంగన్వాడీలకు సంఘీభావం తెలిపిన వివిధ సంఘాల నాయకులు



**భీమడోలు, మేజర్ న్యూస్ :** భీమడోలు సాయిబాబా గుడి ఆవరణ వేదికగా అంగన్వాడీలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శనివారంతో 40వ రోజుకు చేరుకుంది. నేటి కార్యక్రమంలో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు దీక్షా శిబిరం నుంచి భీమడోలు జంక్షన్ కు చేరుకుని రాస్తారోకో ను నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్. ..లింగరాజు ప్రసంగించారు. అంగన్వాడీల దీక్షా శిబిరాన్ని సందర్శించిన రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కట్టా భాస్కర రావు, కౌలు రైతుల సంఘం జిల్లా సహాయ సమన్వయకర్త వెజ్జు శ్రీరామచంద్రమూర్తి ,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మానుకొండ వీర్రాజు ,సిపిఎం నాయకులు నాగరాజు ,రైస్ మిల్ యూనియన్ నాయకులు బాలాజీ సంఘీభావం తెలిపారు. కార్యక్రమానికి యూనియన్ నాయకులు చల్లామణి ,స్వర్ణకుమారి, రాజా మణి నాయకత్వం వహించారు.

## నెక్కలం గొల్లగూడెంలో కులగణన సర్వే కార్యక్రమం



**అగిరిపల్లి,మేజర్ న్యూస్:** కులగణన కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఈఓపిఆర్ & ఆర్‌డి సిహెచ్ శేఖర్ సూచించారు. మండల పరిధి లెక్కల గొల్లగూడెం గ్రామంలో శనివారం కుల గణన సర్వే కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈఓ పి ఆర్ డి మాట్లాడుతూ ప్రభుత్వం సదుద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు, అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.